క్లుప్తంగా

10వ రోజు కామాక్షమ్మ పూజలు

అద్దేపల్లి(భట్టిప్రోలు): శ్రావణ మాసంలో కంచి కామాక్షిని పూజించడం వల్ల ముత్తైదువులకు అఖండ సౌభాగ్యం లభిస్తుందని శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి బూర్లె అరుణ కుమారి తెలిపారు. శ్రావణమాసం పురస్కరించుకుని ఆదివారం భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లిలో పేర్ల వెంకట రంగారావు, శ్రీదేవి.. నరసింహారావు, రామసీత దంపతులు శుక్రవారోత్సవ కమిటీ ఆధ్వర్యంలో 10వ రోజు శ్రావణ మాస పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ.. కాంచీపురంలోని కామాక్షి తల్లిని దర్శించుకోవడం ద్వారా పునీతులం కాగలమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగరాజకుమారి, హేమ పద్మ, నళిని, శ్రీవాణి, కన్యక, శశి, సరస్వతి, రామసీత, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ అభయాంజనేయుని తృతీయ వార్షికోత్సవం నేడు



భట్టిపోలు: భట్టిప్రోలు బస్టాండ్ సెంటర్‌లో కొలువైన శ్రీ అభయాంజనేయ స్వామి వారి తృతీయ వార్షికోత్సవం సోమవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ, భక్త బృందం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వారికి గణపతి పూజ, పుణ్యాహవచనము, నాగవల్లీ దళాలతో విశేష అర్చన, అఖండ కర్పూర హారతి వంటి కార్యక్రమాలు జరుగనున్నాయని పేర్కొన్నారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించనున్నారని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

లూథరన్ సంఘం ఆధ్వర్యంలో ఆరాధనలు

భట్టిప్రోలు: భట్టిప్రోలు ప్యారిష్ ఆంధ్ర సార్వత్రిక లూథరన్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆరాధన కార్యక్రమాన్ని రెవరెండ్ దాసరి రవీంద్ర వర్మ నిర్వహించారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా రవీంద్ర వర్మ మాట్లాడుతూ.. క్రీస్తు బోధనల ప్రకారం నిజమైన స్నేహితుడిని ఎన్నటికీ విడవకూడదని పేర్కొన్నారు. అనంతరం స్థానిక చర్చిలో ఫాదర్ జాన్ క్రిస్టియన్ ఫెడరిక్ హయ్యర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. విశ్వాసులు ఆరాధనలు చేశారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, స్త్రీల సమాజం యువత, చిన్నారులు, సంఘస్తులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

రేపల్లె: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రేపల్లె బ్రాంచ్ ఆధ్వర్యంలో విజయవాడ సెంటిని హాస్పటల్ వారితో పట్టణంలోని సంజీవనీ ఎమర్జెన్సీ స్పెషాలిటీ హాస్పటల్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ సాయినాథ్ పర్యవేక్షణలో వైద్య బృందం షుగరు, రక్తపోటు, ఈసీజీ, ఎకో టెస్టులు వంటి పరీక్షలను 80 మందికి ఉచితంగా నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య, సెంటిని హాస్పటల్ మేనేజర్ ఉప్పల సురేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి ప్రజా వేదిక ధర్నాలను జయప్రదం చేయాలి

తెనాలి: ట్రూఅప్ పేరుతో మరో రూ.12,771 కోట్ల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపడాన్ని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని.. తక్షణం దీనిని ఉపసంహరించుకోవాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఛార్జీల భారం, స్మార్ట్ మీటర్లు తదితర సమస్యలపై మంగళవారం ప్రజా వేదిక ఆధ్వర్యంలో జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 2022–23, 2023–24 సంవత్సరాలకు రూ.15,485 కోట్ల సర్దుబాటు ఛార్జీల భారం మోపినట్లు ఆయన తెలిపారు. విద్యుత్ ఛార్జీలు చెల్లించిన అయిదేళ్ల తర్వాత ఆదాయ, వ్యయాల మధ్య లోటు పేరుతో ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేసే విధానమే అక్రమమని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు

తెనాలి అర్బన్: నివాస్ కరాటే మార్షల్ అకాడమి ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం కఠెవరం గ్రామంలో బెల్ట్ గ్రేడింగ్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, బ్రౌన్ బెల్ట్‌లను తెనాలి టూ టౌన్ సీఐ రాములునాయక్ ప్రదానం చేశారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఆయన సూచించారు.

అశోక్‌బాబుకు పలువురి పరామర్శ



వేమూరు సమన్వయకర్త అశోక్‌బాబును పరామర్శిస్తున్న గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు

రేపల్లె: తూటికాడను తొలగించి రైతులకు మేలు చేయాలని కోరుతూ ఇరిగేషన్ కార్యాలయం వద్ద వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త అశోక్‌బాబు చేపట్టిన దీక్షను అడ్డుకునే నెపంతో పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి దాడి చేయటాన్ని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం చేరి చికిత్సను నిరాకరిస్తూ దీక్ష కొనసాగిస్తున్న అశోక్‌బాబును ఆదివారం పలువురు వైఎస్సార్ సీపీ నేతలు పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి, గుంటూరు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అంబటి రాంబాబు, వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్, బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, జనరల్ సెక్రటరీ అంజని ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు మేకతోటి దయాసాగర్‌లతో పాటు పలువురు రైతులు, రైతు సంఘాల నాయకులు ఆయనను పరామర్శించి సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు.



అశోక్‌బాబును పరామర్శిస్తున్న కోకి రాఘవరెడ్డి, జనరల్ సెక్రటరీ అంజని ప్రసాద్‌రెడ్డి

డాక్టర్ గణేష్‌కు పలువురి పరామర్శ

రేపల్లె: వైఎస్సార్ సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ ఇటీవల అస్వస్థతకు గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్సపొంది స్వగృహానికి వచ్చారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి మండలం గుళ్లపల్లిలోని తన స్వగృహంలో డాక్టర్ గణేష్‌ను బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, జాయింట్ సెక్రటరీ అంజని ప్రసాద్‌రెడ్డి, రేపల్లె నియోజకవర్గంలోని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం కలిసి పరామర్శించారు. గణేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరితగతిన కోలుకోవాలని వారు కాంక్షించారు.



గణేష్‌ను పరామర్శిస్తున్న కోకి రాఘవరెడ్డి, అంజని ప్రసాద్‌రెడ్డి

విద్యుత్ స్మార్ట్ మీటర్ల విధానం రద్దు చేయాలి

అమర్తలూరు(వేమూరు): కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యుత్ స్మార్ట్ మీటర్ల విధానాన్ని పూర్తిగా వ్యతిరేకించాలని వ్యవసాయ కార్మి సంఘం నాయకుడు బి.ఆగస్టీన్ పేర్కొన్నారు. అమర్తలూరు మండలంలోని కూచిపూడి గ్రామంలో ఆయన ఆదివారం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈనెల 5న అన్ని విద్యుత్ కార్యాలయాల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక నాయకులు పి.రాజు, కె.శాంసన్ పాల్గొన్నారు.



కూచిపూడి గ్రామంలో కర ప్రతాలు అందజేస్తున్న ఆగస్టీన్

చుండూరు(వేమూరు): కూటమి ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.కృష్ణమోహన్ తెలిపారు. ఈనెల 5వ తేదీన అన్ని విద్యుత్ కార్యాలయాల వద్ద తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని చుండూరు, చినగాదెలవర్రు, చినపరిమి గ్రామాల్లో ఆదివారం కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కె.శ్రీమన్నారాయణ, కె.వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

అధికారంలోకి మళ్లీ వైఎస్సార్ సీపీని తీసుకురావాలి

బాపట్ల: రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తేవడమే ప్రధాన అజెండా అని మాజీ డెప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పేర్కొన్నారు. కోన జన్మదినం సందర్భంగా బాపట్లలోని ఆయన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన వేడుకల్లో కేక్ కట్ చేసి ఆయన మాట్లాడారు. బాపట్లను జిల్లా చేసుకోవాలని తన తండ్రి కోన ప్రభాకరరావు ఎంతో కృషి చేశారని.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషితో అది సాధ్యమైందని కోన గుర్తు చేసుకున్నారు. పేదవాడికి మెరుగైన వైద్యం అందించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా లేదా అని కోన ప్రశ్నించారు. బాబు పాలన చూస్తుంటే 10 ఏళ్ల అభివృద్ధి వెనక్కి వెళ్లిందని ఆయన వాపోయారు. కచ్చితంగా రానున్నది వైఎస్సార్‌సీపీనేనని.. అన్ని పనులు ఒక్కొక్కటిగా చేసుకుంటూపోదామని ఆయన సూచించారు.

పుట్టిన రోజు వేడుకల్లో కోన..

పార్టీ అభిమానులు, కార్యకర్తలు కోన పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోన రఘుపతితో పాటు, ఆయన సతీమణి రమాదేవిని గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు, మరుప్రోలు ఏడుకొండలరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు చేజర్ల నారాయణరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి నక్కా వీరారెడ్డి, దొంతిబోయిన జయభారత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, నాయకులు చింతల రాజశేఖర్, ఆట్ల ప్రసాదరెడ్డి, ఉరబిండి గోపి, చల్లా రామయ్య, దొంతిబోయిన సీతారామిరెడ్డి, ఉయ్యూరులీలా శ్రీనివాస రెడ్డి, బొమ్మిశెట్టి రత్నగుప్తా తదితరులు పాల్గొన్నారు.



జన్మదిన వేడుకల్లో మాజీ డెప్యూటీ స్పీకర్ కోన రఘుపతి

వృద్ధులకు అండగా వైఎస్సార్‌సీపీ

బాపట్ల: వృద్ధులకు అండగా వైఎస్సార్‌సీపీ ఉంటుందని మాజీ డెప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పేర్కొన్నారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా స్థానిక చీలురోడ్డు సెంటర్‌లో దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు.

ఆదర్శ ఉపాధ్యాయుడు అంబరీషుడు

తెనాలి: ఉపాధ్యాయవృత్తిలో 41 ఏళ్లు బాధ్యతాయుతంగా పనిచేసి పదవీ విరమణ చేసిన కోగంటి శివయ్య మున్సిపల్ హైస్కూలు ఉపాధ్యాయుడు ఎనికపల్లి అంబరీషుడు ఆదర్శప్రాయులని ఎస్టీయూ–ఏపీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఉద్యోగ విరమణ సత్కార సభలో వక్తలు తెలిపారు. స్థానిక గంగానమ్మపేటలోని రాధామాధవ్ ఫంక్షన్ హాలులో ఏర్పాటైన సభకు ఎస్టీయూ తెనాలి ఏరియా కార్యదర్శి డీవీ సుబ్బారావు అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడుగా, ఎస్టీయూ సంఘ నేతగా అంబరీషుడు విజయవంతంగా పని చేశారని ప్రశంసించారు. కార్యక్రమంలో ఎస్టీయూ–ఏపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సీహెచ్ జోసఫ్ సుధీర్‌బాబు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు డి.పెదబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎస్.రామచంద్రయ్య, ఎం.శ్రీధర్, ఏవీ గోపాలరావు, ఎల్.వీరాంజనేయులు, యు.చంద్రజిత్ యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, తాడిబోయిన హరిప్రసాద్, కౌన్సిలర్లు తాడిబోయిన బ్రహ్మేశ్వరరావు, జి.మానసరెడ్డి, ఎంఈవో వి.జయంతిబాబు, పట్టణ ప్రముఖులు తోటకూర రమణారావు, తాడిబోయిన శ్రీనివాసరావు, డాక్టర్ ఈవూరి శ్రీకాంత్, డాక్టర్ తాడిబోయిన అఖిలేష్, డాక్టర్ బి.సాంబిరెడ్డి, ఎనికపల్లి అనిల్‌కుమార్, అపర్ణస్వాతి తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీయూ ఆధ్వర్యంలో అంబరీషుడు దంపతులకు సత్కారం

చింతాయపాలెం సొసైటీ చైర్మన్‌గా తిరుపతయ్య



కర్లపాలెం: చింతాయపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన చైర్మన్‌గా మద్దిబోయిన తిరుపతయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారం పేరలి గ్రామంలోని కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించారు. కార్యవర్గ సభ్యులుగా మార్పు పద్మారావు, కొసనా రామయ్యలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పాల్గొని నూతన పాలకవర్గం సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు, జెడ్పీటీసీ వేణుగోపాల్ రెడ్డి, పమిడి భాస్కర్‌రావు, మాడా శ్రీనివాసరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు చేయూత



పిట్టువారిపాలెం(కర్లపాలెం): అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు చేయూత అందించాలని కర్లపాలెం రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీస్‌రావు తెలిపారు. పిట్టలవానిపాలెం మండలంలోని పిట్టువారిపాలెంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండు గృహాలు దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో బాధితులకు ఆదివారం రెడ్‌క్రాస్ సొసైటీ, బాపట్లకు చెందిన బొంతా సామిల్ త్యాగరాజ్ సహకారంతో తాత్కాలిక నివాసం కోసం పరదా పట్టా గుడారం, బియ్యం, వంట పాత్రలు, రేషన్ సరుకులు పోలీస్‌రావు అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు కె.సోమరాజు, డి.దుర్గాప్రసాద్, ఐ.కరుణాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

8 మంది జూదరులు అరెస్ట్

వేమూరు: నిమ్మతోటల్లో జూదం ఆడుతున్న 8 మందిని అరెస్ట్ చేశామని ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. వేమూరు మండలం జంపని గ్రామంలోని నిమ్మతోటల్లో ఆదివారం పేకాట ఆడుతున్న జూదరులపై పోలీసులు దాడులు నిర్వహించారు. జూదరులను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.48 వేలు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. జూదరులలో మహిళ కూడా ఉన్నారని.. వారిపై కేసు నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు.

8న ద్విచక్రవాహనాలు వేలం

రేపల్లె: పట్టణంలోని ప్రొహిబిషన్ కార్యాలయం ఆవరణలో ఈనెల 8వ తేదీ ఉదయం 11 గంటలకు పలు ద్విచక్రవాహనాలకు వేలం నిర్వహిస్తున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ దివాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కేసులలో పట్టుకున్న వాహనాలకు వేలం పాట నిర్వహించనున్నామని ఆయన అన్నారు. వేలం పాట విధి విధానాలను కార్యాలయంలో సంప్రదించి తెలుసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అశోక్‌బాబు దీక్షకు మద్దతు

వేమూరు: రైతుల సమస్యలపై రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో దీక్ష చేస్తున్న అశోక్‌బాబుకు రైతులు మద్దతు ఉంటుందని నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షుడు గోపాలం రాము ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు మురుగు కాలువల్లో గుర్రపు డెక్క తొలగింపుపై ఆందోళన కార్యక్రమం చేపట్టారని.. పోలీసులు ఆయనపై దాడి చేసి అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని రాము పేర్కొన్నారు. ఆయన దీక్షకు రైతులు, పార్టీ నాయకులు అండగా ఉంటారని రాము ఆ ప్రకటనలో తెలిపారు.

■ రైతుల సమస్యలపై అశోక్‌బాబు చేపడుతున్న దీక్షకు మద్దతు తెలియజేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షులు దాది సుబ్బారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు రోజులు నుంచి దీక్ష చేపడుతున్న అశోక్‌బాబు ఆరోగ్య పరిస్థితిపై కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సుబ్బారావు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రైతులు, పార్టీ నాయకులను ఇబ్బందులకు గురి చేస్తోందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

కోనేటిపురం(భట్టిప్రోలు): భట్టిప్రోలు మండలం కోనేటిపురం గ్రామ పంచాయతీ పరిధిలో మండల పరిషత్ నిధులు రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆదివారం ఎంపీపీ దావూరి వెంకట లలితకుమారి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంపీటీసీల అభ్యర్థనల మేరకు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. త్వరితగతిన సీసీ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మల్లోలు ఉషారాణి, మాజీ సర్పంచ్ జల్లి కుటుంబరావు, నాయకులు పడమటి ఏడుకొండలు, గుర్రం నాగబాబు, జంపని శ్రీనివాసరావు, ప్రసాద్, మురాల పుల్లయ్య, దావూరి నాగమల్లేశ్వరరావు, మల్లోలు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ లలిత కుమారి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం

బాపట్ల: కులమతాల బేధం లేనిది స్నేహం మాత్రమే అని బాపట్ల రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని స్థానిక రోటరీ కల్యాణ మండపంలో రోటరీ సభ్యులు స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మంచి స్నేహితుడిని సంపాదించుకోవడం చాలా కష్టమని అన్నారు. డాక్టరు పీసీ సాయిబాబా ఆధ్వర్యంలో బాపట్ల టౌన్ హాల్‌లోని న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులైన నిరుద్యోగ స్నేహితులు బోయిన వెంకట్రావు, షేక్ రఫీ, షేక్ రబ్బాని, ఆసోది వెంకటరెడ్డి, గోపి ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ ఫలితాలలో ఎంపికయ్యారు. వీరిని రోటరీ క్లబ్ సభ్యులు సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు, సీనియర్ సభ్యులు ఇ.హరిబాబు, జేవీ కృష్ణారావు, జిట్టా శ్రీనివాసరావు, కొల్లపూడి ఉపేంద్ర గుప్తా, బూర్లె రామ సుబ్బారావు, ఎల్ పి.కుమార్, పిన్నిబోయిన శ్రీమన్నారాయణ, తటవర్తి సుబ్బారావు, షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న రోటరీ క్లబ్ సభ్యులు

● గ్రామ దేవతలకు శ్రావణ పూజలు!



వెల్లటూరు గ్రామ దేవతలైన శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ కట్లమ్మ, శ్రీ ముత్యాలమ్మ అమ్మవార్లకు శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం కనులపండువుగా పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని, అమ్మవార్లను సుందరంగా పూలతో అలంకరించారు. అమ్మవార్లకు మహిళలు సామూహిక పూజలు చేశారు. వేద బ్రాహ్మణులు పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాడి పంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని.. సకాలంలో సంవృద్ధిగా వర్షాలు కురవాలని ఏటా అమ్మవార్లకు జాతరలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్తులు తెలిపారు.

– భట్టిప్రోలు

17 నుంచి శ్రీవారాహి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

తెనాలి: కొల్లిపర మండల గ్రామం కుంచవరంలోని పోస్ట్ చారిటబుల్ ట్రస్ట్ క్యాంపస్–2లో శ్రీవారాహి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఈనెల 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమ ఆహ్వాన పత్రికను ఆదివారం స్థానిక గంగానమ్మపేటలోని ది తెనాలి కమిషన్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో శ్రీప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామీజీ) ఆవిష్కరించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించాలని కోరారు. కాకతీయ కో–ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ డీఎల్ కాంతారావు, ఎస్వీ యోగ కన్వీనర్ ముద్దాభక్తుని రమణయ్య, సొసైటీ డైరెక్టర్ డీఎల్ చక్రధర చౌదరి, దేవస్థానం కమిటీ చైర్మన్ తన్నీరు శ్రీనివాసబాబు, టి.నాగమల్లీశ్వరి దేవి, దేవతి భాస్కరరావు, హరిదాసు గౌరీశంకర్, గ్యాలం వేణు, శిల్పాల శ్రీనివాసు, గోపు రామకృష్ణ, మారుతీప్రసాద్, రాజేశ్వరరావు, గుర్రం హరికృష్ణ పాల్గొన్నారు.



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న బాలస్వామీజీ

విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయం

తెనాలి టౌన్: విద్యతోనే సామాజిక మార్పు సాధ్యపడుతుందని యంగ్ జనరేషన్ టి.ఫౌండర్ షేక్ సాధిక్ పేర్కొన్నారు. స్థానిక గంగానమ్మపేటకు చెందిన ఆటో డ్రైవర్ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని గుర్తించి వారి ఇద్దరి పిల్లలను చదివించేందుకు తమ టీమ్ ముందుకు వచ్చింది. ఆదివారం షేక్ సాధిక్ అండ్ టీమ్ మహేష్, బిందు చిన్నారుల చదువుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్‌లో వారి చదువుకు అవసరమైన విద్య ఖర్చులను పూర్తిగా భరిస్తామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో యంగ్ జనరేషన్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తెనాలి టౌన్: రూరల్ మండలం కొలకలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1976–77 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పాఠశాలలోని తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని.. 47 ఏళ్ల నాటి పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి ఆత్మీయ కలయిక నిర్వహించడం సంతోషంగా ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. సహ విద్యార్థుల్లో అసువులు బాసిన కొందరు స్నేహితులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఆనాటి గురువులైన జి.కోటేశ్వరరావు, ఉమాదేవి, సుబ్బారావులను ఘనంగా సత్కరించారు. ఈ పూర్వ సమ్మేళనానికి కృషి చేసిన సీహెచ్ భాస్కరరావు కన్వీనర్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పి.నటరాజు, జి.రవీంద్రబాబు, ఎస్.శ్రీనివాసరావు, జి.శ్రీనివాసమూర్తి, వెంకటరమణ, నరసింహారావు, డాక్టర్ తాడిబోయిన సాంబశివరావు, వనజ, పద్మశ్రీ, ఉషారాణి, ఉమాకుమారి, వెంకటరమణమ్మ, ఉదయలక్ష్మి, తదితరులు ఉన్నారు.



కొలకలూరు కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు

వీఎస్సార్ అండ్ ఎన్వీఆర్ కళాశాలలో..

తెనాలి: స్థానిక వీఎస్సార్ అండ్ ఎన్వీఆర్ కళాశాలలో 1979–82లో బీకాం చదివిన విద్యార్థులు 43 ఏళ్ల తర్వాత ఆదివారం మళ్లీ అదే కాలేజీలో కలుసుకున్నారు.

10న రాత పుస్తకాలు పంపిణీ

తెనాలి: వేదిక బ్రాహ్మణ సేవా సమాఖ్య, తెనాలి ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన పేద బ్రాహ్మణ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయనున్నట్లు సమాఖ్య ప్రధాన కార్యదర్శి తాడేపల్లి సూర్యనారాయణమూర్తి వెల్లడించారు. 10న మధ్యాహ్నం 3 గంటలకు నాజరుపేట అనుగోల వారి వీధిలోని విద్యాశంకర భారతి నృసింహసదన భవనంలో కార్యక్రమం జరుగనున్నట్లు తెలిపారు. సంబధిత కరపత్రాన్ని ఆదివారం సమాఖ్య కార్యాలయంలో ఆవిష్కరించారు. పట్టణ, పరిసర గ్రామాల్లోని ఒకటి నుంచి పీజీ వరకు చదివే పేద బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రతి ఒక్కరికీ ఉచితంగా నోట్ బుక్స్ అందజేస్తామని తెలిపారు. మండల తహశీల్దార్ కె.వి గోపాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరవుతారని, భవన నిర్మాణానికి సహకరిస్తున్న కాశీనాథుని సుబ్రహ్మణ్యశాస్త్రిని అదే వేదికపై సత్కరిస్తామని వివరించారు. విద్యార్థులు ఈనెల 8వ తేదీలోగా నోట్ బుక్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. గౌరవాధ్యక్షుడు భాగవతల కామేశ్వరరావు, కోశాధికారి తిరుమలరావు, ఉపాధ్యక్షుడు కుందేటి వెంకట సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.